క్లుప్తంగా

చట్టాలపై అవగాహన అవసరం

భువనగిరిటౌన్ : చట్టాలపై మహిళలకు అవగాహన అవసరమని జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ హర్ష, జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నిఖిత అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో రాయిగిరి అంగన్‌వాడీ కేంద్రంలో మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఊర్మిళ, మనిషా, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ శిబిరం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన క్రాఫ్ట్ వస్తువుల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ప్రతినిధులు అశ్విని, స్వప్న, నర్మద, రేణుక, పద్మ, అర్చన, జగదీశ్వరి, స్వప్న, కవిత, పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మూర్తి, మంగ, మహిళలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో సోమవారం సూర్యవంశీ ఆరెకటిక పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గౌలికార్ కిషన్ ఆధ్వర్యంలో ర్యంలో ఆ సంఘం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా హీరేకార్ బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా అంజన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా సందీప్, కోశాధికారిగా జయరావును ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువతో సన్మానించారు.

బీజేపీలో చేరిక



కంచర్ల మంజులారెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న బీజేపీ నాయకులు

మోత్కూరు : మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు మెంబర్ కంచర్ల మంజులారెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకుడు కంచర్ల నరసింహారెడ్డి, ఏనుగుల మచ్చగిరి సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్యలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం కళ్యాణ్, మున్సిపల్ అధ్యక్షుడు పోచం సోమయ్య, జితేందర్‌రెడ్డి, గుంటి సతీష్, మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి యాదమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కందిమల్ల గోపాల్‌రెడ్డి సోమవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

వలిగొండ : మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన సాక్షర భారత్ కో ఆర్డినేటర్ల మండల అధ్యక్షుడు బుగ్గ బీరప్ప కుటుంబాన్ని సోమవారం పలువురు కో ఆర్డినేటర్లు పరామర్శించారు. అనంతరం రూ.33 వేల ఆర్థిక సాయం అందజేసారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కొమిరెల్లి బాలేశ్వర్, గ్రామ కోఆర్డినేటర్లు మస్కు నరసింహ, నీలం నరేందర్, బందెల రాజు, పోలెపాక బాలనరసింహ, మల్లం ధనమ్మ, చైతన్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి యాదగిరి సస్పెన్షన్

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాజుల యాదగిరిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు.

సాగు పనుల్లో రైతన్న బిజీ..

జిల్లా వ్యాప్తంగా ఇటీవల ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. దీంతో రైతన్నలు పొలం బాట పట్టారు. సాగు పనుల్లో బిజీ అయ్యారు. నాగళ్లు, ట్రాక్టర్లతో దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు పత్తి విత్తనాలు పెట్టడం ప్రారంభించారు. దీంతో వ్యవసాయక్షేత్రాలు రైతులు, కూలీలు, అరకలతో సందడిగా కన్పిస్తున్నాయి.

– రామన్నపేట/ఆత్మకూరు(ఎం)/అడ్డగూడూరు/ గుండాల



గుండాల : మసాన్‌పల్లిలో పత్తి గింజలు విత్తుతున్న మహిళా కూలీలు



గుండాల : అరక తోలుతున్న రైతు



అడ్డగూడూరు : దుక్కి దున్నుతున్న రైతు



రామన్నపేట : వెల్లంకిలో పత్తి విత్తనాలు విత్తుతున్న మహిళా కూలీలు

ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

యాదగిరిగుట్ట రూరల్(ఆలేరు రూరల్): ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని డయాలసిస్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. డయాలసిస్ సెంటర్‌లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వాన్ని నడిపే దమ్ము, ధైర్యం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు డయాలసిస్ సెంటర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

కాల్వ పనులు పూర్తి చేయాలి

భువనగిరి రూరల్ : రాచకాల్వ పనులను పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని హన్మపురం గ్రామంలో రాచకాల్వ పనులను సీపీఎం నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, బండి శ్రీను, రైతులు పన్నాల సంజీవరెడ్డి, బాస్కర్ రెడ్డి, అంజిరెడ్డి, సత్తిరెడ్డి, హరినాదరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మద్దుల ప్రభాకర్ రెడ్డి, సోమ అంజయ్య, చందుపట్ల ఎల్లయ్య, మల్లేశ్, శ్రీను పాల్గొన్నారు.



కాల్వను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2011–12 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను సన్మానించారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు పోలెపాక నాగరాజు, వెంకటేష్, రాజశేఖర్, పల్సం మహేష్, కంచనపల్లి నవీన్, వాణి, శిరీష, మౌనిక, సునిత, సంతోష పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి మహిళా సమాఖ్య కృషి

భువనగిరిటౌన్ : మహిళల అభ్యున్నతికి జాతీయ మహిళా సమాఖ్య కృషి చేస్తుందని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, కార్యదర్శి సోమన సబిత, బండి జంగమ్మ అన్నారు. మహిళా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయ ఆవరణలో మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం మహిళా సమాఖ్య అలుపెరగని పోరాటాలు నిర్వహిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్లకొండ భారతమ్మ, ఆరే పుష్ప, మద్దూరు భాగ్యమ్మ, మునుకుంట్ల నరసమ్మ, సరళ జ్యోతి, మౌనిక సౌమ్య, రాములమ్మ, స్వరూప లక్ష్మి, సునీత, పుష్ప, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న మహిళా సమాఖ్య ప్రతినిధులు

పంటల సాగుపై రైతులకు అవగాహన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు రాఘవాపురం, పల్లెర్ల, లింగరాజుపల్లి గ్రామాల్లో సోమవారం ఏఈఓ సరిత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. విత్తనాలను కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తీసుకోవాలన్నారు. పంట కాలం ముగిసే వరకు విత్తన ప్యాకెట్, రసీదును భద్ర పరుచుకోవాలన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పలు కాలనీల్లో హరితహారం పథకంలో భాగంగా మొక్కలు నాటేందుకు ఏపీఓ బి. రమేష్ సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ బి. రమేష్ మాట్లాడుతూ 1500 మొక్కల పెంపకం కోసం స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట టీఏ యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

రాజేందర్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామంలో సీపీఎం నాయకుడు పన్నాల రాజేందర్ రెడ్డి వర్ధంతిని సోమవారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మల్లేశం, అబ్దుల్లాపురం వెంకటేశ్, ఏదునూరి వెంకటేశ్, బొల్లెపల్లి వెంకటస్వామి, పిట్టల నరేందర్, కడమంచి నర్సింహ, బొల్లెపల్లి మహేందర్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

సంస్థాన్ నారాయణపురం : తెగిపడి ఉన్న విద్యుత్ వైరు తాకడంతో ఎద్దు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని పల్లగట్టుతండాలో జరిగింది. వివరాల ప్రకారం.. తండాకు మెగావత్ సేవ తనకున్న ఎద్దు పొలంలో మేత మోస్తుండగా ప్రమాదవశాత్తు సమీపంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైరుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.లక్ష ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మోటకొండూర్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా మహిళా, శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ జ్యోతి, జిల్లా మహిళా సాధికారత బృందం జిల్లా మిషన్ కో–ఆర్డినేటర్ హర్ష, జెండర్ స్పెషలిస్ట్ నిఖిత, స్పెషలిస్ట్ ఫైనాన్స్ లిటరేచర్ మనీషా అంగన్వవాడీ టీచర్లు పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన బింగి జ్యోత్స్న శ్రీ సోమవారం ప్రకటించిన పాలిసెట్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 141 ర్యాంకు, బైపీసీ విభాగంలో 162వ సాధించింది. ఉత్తమ ర్యాంకు సాధించిన ఆమెను తల్లిదండ్రులు, పలువురు అభినందించారు.

భూదాన్‌పోచంపల్లి : పాలిసెట్ –2024 ఎంట్రెన్స్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఫలితాలలో పట్టణ కేంద్రంలోని గౌతమి గ్రామర్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఎంపీసీలో రవ్వ మనోహర్ 216 ర్యాంకు, బైపీసీ విభాగంలో 171 ర్యాంకు వచ్చింది. భారత అఖిల ఎంపీసీలో 1841, బైపీసీలో 1953 ర్యాంకు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జంగయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



విత్తన ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న డీఏఓ

భువనగిరి : పట్టణంలోని రంగా చంద్రశేఖర్ ఎరువులు, విత్తనాల దుకాణంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీలు నిర్వహించారు. ఎరువులు, విత్తన స్టాక్ రికార్డులను పరిశీలించారు. విత్తనాల సంస్థలకు సంబంధించిన అనుమతి వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు వెంటనే రశీదులు ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఏఓ పావని తదితరులు ఉన్నారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

రామన్నపేట : ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు కందుల హన్మంత్, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపంలో గుంతలమయంగా మారి వర్షపునీరు నిలిచిన రోడ్డును పలువురు సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించి రాస్తారోకో నిర్వహించారు. ఎస్‌ఐ పి.మల్లయ్య వచ్చి నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్వానంగా రోడ్లపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, బావండ్లపల్లి సత్యం, మునుకుంట్ల లెనిన్, బోళ్ల వెంకన్న, ఆముద ఆంజనేయులు, తరికొప్పుల వెంకట్‌రెడ్డి, గంజి అశోక్, వేముల మల్లేష్, ప్రసాద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : గుంతలయంగా మారిన రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : గౌస్‌కొండ-పెద్దరావులపల్లి రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

గుంతల రోడ్లు పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు అన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని రేవనపల్లి, గౌస్‌కొండ, పెద్దరావులపల్లి గ్రామాల మధ్య గుంతలమయంగా మారిన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కుతాటి అశోక్, బాల్‌రెడ్డి, దుబ్బాక దుర్గాప్రసాద్, శివ, లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామ జెడ్పీహైస్కూల్‌లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నెల రోజులుగా కొనసాగుతున్న ఖోఖో శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఔసరి సత్తయ్య పంతులు కుమార్తె అరుణ వెంకటేశ్వర్ రావు పాల్గొని శిక్షణ పొందిన క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ కదారి కృష్ణ, విద్యా కమిటీ బోర్డు సభ్యులు ఏదునూరి మల్లేశం, గుంట్ల శ్రీనివాస్, పిట్టల శ్రీశైలం, సాయినాద్, సోహెల్, గంగదారి గణేష్, మహేష్, క్యాంపు నిర్వహకులు పిట్టల అంజయ్య పాల్గొన్నారు.



దాతలు పంపిణీ చేసిన దుస్తులతో క్రీడాకారులు

చర్య తీసుకోవాలని ఫిర్యాదు

వలిగొండ : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మహేందర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక సేవా కార్యకర్త తుమ్మల యుగంధర్ రెడ్డి సోమవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంత్ కె జెండగేకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో పోలీస్ స్టేషన్ లో ఉద్యమకారుల పేరుతో రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించి ఎస్‌ఐ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓ రాజకీయ పార్టీకి మద్దతు ప్రకటించిన పాటల సీడీ ని ఆవిష్కరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు మర్రి వెంకటేశం పలువురు నాయకులు ఉన్నారు.

పోషకాహారలోప సమస్యను అధిగమించాలి



మాట్లాడుతున్న కృష్ణవేణి

రామన్నపేట : చిన్న పిల్లల్లో పోషణలోపం సమస్య తలెత్తకుండా అంగన్‌వాడీ టీచర్లు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారిణి కృష్ణవేణి పేర్కొన్నారు. సోమవారం రామన్నపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పిల్లల శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించి, వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి సమయపాలన పాటించాలన్నారు. సీడీపీఓ శాగంటి శైలజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసీడీపీఓ సమీరాబేగం సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో గల మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అగ్ని గుండాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారీ నారాయణం మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మద్ది బుచ్చిరెడ్డి, మోడెపు జీవన్ గౌడ్, మోడెపు శ్రీనివాస్, సందెల సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, వీరస్వామి, మల్లేశం, క్యాసాని శ్రీనివాస్, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం బోధించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా స్టాఫ్ నర్స్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన నాయకులు



మాజీ మంత్రి హరీష్‌రావును సన్మానిస్తున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి : మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు జన్మదినం సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆయనను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

భూదాన్‌పోచంపల్లి : మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును సిద్దిపేటలోని ఆయన నివాసంలో కలిశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు మట్ట ధనుంజయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల ప్రచారకార్యదర్శి సుంకరి రవికుమార్, జితేందర్‌యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తాటి ముంజలకు భలే గిరాకీ

- వేసవికాలంలో దొరికే ముంజలను తినడానికి ఇష్టపడుతున్న ప్రజలు
- గ్రామాల నుంచి హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్న గీత కార్మికులు
- తాటి ముంజలు విక్రయించి ఉపాధి పొందుతున్న పలు కుటుంబాలు

చౌటుప్పల్ : వేసవికాలంలో లభించే తాటి ముంజలకు భలే గిరాకీ ఏర్పడింది. చౌటుప్పల్ మండలంతో పాటు మునుగోడు, నారాయణపురం, చండూరు, చిట్యాల, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి మండలాలోని వివిధ గ్రామాల నుంచి గీత కార్మికులు ముంజలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లోని మలక్‌పేట్, కొత్తపేట, ఎల్‌బీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లోని మార్కెట్‌ల వద్ద హోల్‌సేల్‌గా ముంజలు విక్రయించి గీత కార్మికులు ఉపాధి పొందుతున్నారు. అవకాశాన్ని బట్టి ఒక్కో కార్మికుడు 2నుంచి 4గంపల వరకు తీసుకెళ్లి అమ్ముకొస్తున్నారు. వంద ముంజలకు హోల్‌సేల్‌లో రూ.200 నుంచి రూ.400 వరకు ధర పలుకుతుంది. ఒక్కో కార్మికుడు మార్కెట్ ధరను బట్టి రోజుకు రూ.1500 నుంచి రూ.4వేల వరకు ఆదాయం పొందుతున్నారు.

పలువురికి ఉపాధి..

గ్రామాల నుంచి హైదరాబాద్‌కు ముంజల గంపల రవాణా నేపథ్యంలో పలువురికి ఉపాధి లభిస్తుంది. చౌటుప్పల్ బస్టాండ్‌కు ముంజల గంపలను ఆటోల ద్వారా తీసుకెళ్తారు. గ్రామాన్ని బట్టి ఒక్కో గంపకు కిరాయిగా రూ.20నుంచి రూ. 50 వరకు ఆటోకు చెల్లిస్తున్నారు. అక్కడ ఆ గంపలను ఎగుమతి దిగుమతి చేస్తూ హమాలీ కార్మికులు సైతం ఉపాధి పొందుతున్నారు. అదే విధంగా ముంజల గంపలను హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సుల్లో తరలిస్తూ ఒక్కో గంపకు రూ.20నుంచి 30 చొప్పున ఆర్టీసీకి చెల్లిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు ఈ వ్యాపారం కొనసాగనుంది.

ఆరోగ్యానికి ఎంతో మేలు..

తాటి ముంజలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. కేవలం వేసవి కాలంలోనే ఇవి లభిస్తుండడంతో ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. ముంజలతో శరీరానికి వాటర్‌లెవల్స్‌ను పెంచుతాయి. వడదెబ్బ నుంచి కాపాడుతాయి. వేసవి నుంచి కాపాడే విధంగా ప్రోటీన్స్, విటమిన్‌లు శరీరానికి అందిస్తాయి.



హైదరాబాద్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ముంజల గెలలు



మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసిన ముంజలు

కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

బొమ్మలరామారం : అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం కత్తిమీద సాములాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదంలో గాయపడితే మెరుగైన వైద్యం అందించాలన్నారు. నిర్మాణ పనుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, సాయిలు, రాములు నగేష్, రాజప్ప, శ్రీనివాస్, పద్మ ,కవిత తదితరులు పాల్గొన్నారు.